# Andhra Jyothi

## 2400 పంచాయతీ పోస్టుల దశలవారీ భర్తీ

గుంటూరు, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా 2400 పంచాయతీ కార్యదర్శుల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆ శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు చెప్పారు. పోటీ పరీక్షల ద్వారా వీటిని భర్తీ చేసుకోడానికి సీఎం అనుమతించారని, ప్రస్తుతం వెయ్యి పోస్టులకు నియామకాలు చేపడతామన్నారు. 14వ పంచవర్ష ప్రణాళిక నిధులతో సర్పంచులు గ్రామాల్లో పారిశుధ్యం, మౌలిక వసతులను మెరుగుపరచాలన్నారు.